అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 27 సెప్టెంబర్ 2024 పేజీలు : 04

# బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉన్నతంగా ఎదగాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

- ఎంజేపి స్కూల్ పరిశిలించిన మంత్రి సవితమ్మ ఎమ్మెల్యే కాలువ - కార్పొరేట్ స్కూల్ ధీటుగా ఎంజేపి స్కూల్ రూపకల్పన
- మహాత్మ గాంధీ జ్యోతి భాపులే స్కూల్ కు రూ. 22.50 కోట్లు - ఉమ్మడి అనంతపురంలో 4 ఎంజేపి స్కూళ్ళకు రూ. 79 కోట్లు మంజూరు
- రాష్ట్ర బీసి సంక్షేమం, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళి శాఖా మంత్రి వర్యులు శ్రీమతి సవితమ్మ



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి సవిత, ఎమ్మెల్యే కాలవ

పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న మంత్రి, ఎమ్మెల్యే



**గుమ్మఘట్ట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉన్నతంగా చదువుకోవాలని ఇది నందమూరి తారక రామారావు స్ఫూర్తి అని అన్నారు, గురువారం మిసి సంక్షేమ శాఖ మరియు చేనేత శాఖ మంత్రి సవిత రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తదితరులు మవడల పరిధిలోని గోనభావి గ్రామంలో మహాత్మ గాంధీ జ్యోతి భాపులే స్కూలు బిల్డింగ్ నిర్మాణం అర్థాంతరంగా ఆగిపోయిన స్కూల్ బిల్డింగ్‌ను పరిశీలించారు. జిల్లాలో అసంపూర్తిగా నిలిచిపోయిన నాలుగు ఎంజేపి హాస్టళ్ళ నిర్మాణాలకు సిఎం చంద్రబాబునాయుడు రూ. 79 కోట్లు మంజూరు చేశారు, వాటిని రూ. 22.50 కోట్లు రాయదుర్గం ఎంజేపి స్కూల్ నిర్మాణానికి వెచ్చించినట్లు రాష్ట్ర బిసి సంక్షేమం, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత జౌలి శాఖ మంత్రి వర్యులు శ్రీమతి సవితమ్మ వితేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్న 107 బీసి హాస్టళ్ళలో 105 టీడీపీ ప్రభుత్వాల హయాంలో మంజూరు చేసినవేనన్నారు. 2014 19లో గతంలో మంత్రిగా ఉన్న సమయంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు గుమ్మఘట్ట మండలం గోనభావి గ్రామంలో ఎంజేపీ స్కూల్ మంజూరుకు కృషి చేశారన్నారు. అప్పట్లో రైతులు ఉచితంగా ఆరున్నర ఎకరాలు ఇచ్చారన్నారు. అప్పటి సీఎం చంద్రబాబు ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసిందన్నారు. తరవాత వచ్చిన జగన్..72 శాతానికి పైగా పూర్తయిన భవనాన్ని పట్టించుకోలేదన్నారు. ఇలా ఉమ్మడి అనంతపురంతో నాలుగు ఎంజేపీ స్కూళ్ళ భవనాలు ఐదేళ్ళ నుంచి అసంపూర్తిగా నిలిచిపోయాయన్నారు. ఇదే విషయం సీఎం చంద్రబాబు దృష్టికెళ్లగా రూ.79కోట్లు మంజూరు చేశారన్నారు. వాటిలో రూ22.50కోట్లు గోనభావి ఎంజేపీ స్కూల్ నిర్మాణానికి వెచ్చించనున్నామని, వచ్చే విద్య అకాడమిక్‌కు ఈ భవనం నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులో తీసుకురానున్నామని మంత్రి సవితమ్మ వెల్లడించారు. కాలవ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఎన్‌జేపిస్కూల్ ప్రథమంగా ఉండాలని కళాశాలలుగా మారుస్తానని, పిల్లల చదువుల భవిష్యత్తు కొరకై కృషి చేస్తామన్నారు. తదనంతరం ఎంజేసి స్కూల్ పిల్లలతో పాటు భోజనాలు చేసి పిల్లలకు భోజనాలు వడ్డించి బోజనాలను తనిఖీ చేశారు. అలాగే శ్రీ కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఈ డబ్ల్యుడిఈ రమణారెడ్డి, ఎంజీపి ప్రిన్సిపల్ శ్రీదేవి, ఎంపిడిఓ నరసింహమూరినత, తహసీల్దార్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ గిరిమల్లప్ప, తిరుమల క్లస్టర్ ఇన్‌చార్జ్ కాలువ సన్నన్న, గోనబావి మిద్దింటి దానవేంద్రప్ప, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్న కృష్ణ, ఎంఈఓ నాగమణి, ఎంఈఓ 2 రామచంద్ర, ఈఓఆర్డీ సురేష్‌బాబు, ఏపిఓ సురేష్‌బాబు, గోనబావి దురుగేష్, రమేష్, దోనప్ప, వీరాపురం సర్పంచ్ నాగరాజు, కేపిదొడ్డి నాగరాజు, బేలోడు సంజీవ అధికారులు, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టెక్స్‌టైల్స్ పార్కు అభివృద్ధికి కృషి చేస్తాం.... మంత్రి సవిత





మంత్రికి స్వాగతం ఫలుకుతున్న ఎమ్మెల్యే కాలవ , సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవతమ్మ

**రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** టెక్స్‌టైల్స్ పార్కు అభివృద్ధికి కృషి చేస్తామని బీసీ సంక్షేమశాఖ మరియు చేనేత జౌళిశాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని 74ఉడేగోళం సమీపంలో ఉన్న టెక్స్‌టైల్స్ పార్కును స్థానిక ఎమ్మెలల్యే కాలవ శ్రీనివాసులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం వైఫల్యం వల్ల టెక్స్‌టైల్స్ పార్కు అభివృద్ధి కుంటుపడిందని, ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశ్రమలకు పెట్టపీట వేస్తున్నారని, పరిశ్రమల ద్వారా యువతకు, మహిళలకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామని ప్రస్తుతం రాయదుర్గం టెక్స్‌టైల్స్ పార్కు సంబంధించి 8యూనిట్లు మాత్రమే పనిచేస్తున్నాయని, మిగిలిన వారికి ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందించి వారు ఈ నెట్‌లో ప్రారంభించేలా కృషి చేస్తామన్నారు. ఇక్కడ తయారుచేసిన వస్తువులకు విక్రయించేందుకు మార్కెటింగ్ నిర్వహించి కొనేవారు, అమ్మేవారు ఒకే చోట ఉండేలా చేస్తామని ఆమె పేర్కొన్నారు. శాసనసభ్యులు కాలవ శ్రీనివవాసులు మాట్లాడుతూ నేను ఎంపిగా ఉన్నప్పుడు 2002-2003లో కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఇక్కడ గార్మెంట్ పరిశ్రమకు పునాది వేశానని, తదనంతరం ప్రభుత్వం మారడంతో అప్పుడే ప్రభుత్వం గార్మెంట్ పరిశ్రమకు సంబంధం లేని వారికి ఈ యూనిట్లు కట్టపెట్టారని వారికే అనుభవం లేనందున ఏ మాత్రం ఇక్కడ అభివృద్ధి జరగలేదని, అనంతరం 2014లో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి సబ్సీడి రూపంలో టెక్స్‌టైల్స్ పార్కు అభివృద్ధికి కృషి చేశామన్నారు. గతంలో ప్రభుత్వం మారడంతో అభివృద్ధి కుంటుపడిందని, ప్రస్తుతం మన జిల్లాకు సంబంధించిన మన జిల్లా ఆడపడుచు సవితమ్మ జవళి శాఖ మంత్రి కావడంతో ఆమె సహాయ సహకారంతో టెక్స్‌టైల్స్ పార్కు అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీఓ సుస్మిత, చేనేత జౌలి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఇతర అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పురుషోత్తం, మండల కన్వీనర్లు ఎంఆర్‌ఎఫ్ హనుమంతు, గొడిశెలపల్లి హనుమంతరెడ్డి, గార్మెంట్ అద్యక్షులు టంకశాల హనుమంతు, తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాడిమర్రి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

## - మంత్రి సత్యకుమార్ యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**తాడిమర్రి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** తాడిమర్రి మ ండలాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉండేలా కృషి చేస్తానని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ అన్నారు. గురువారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తాడిమర్రి గ్రామంలో ఆయన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం ఆవరణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తాడిమర్రి మండలానికి సాగునీరు తెప్పించేందుకు క ృషిచేస్తానని అలాగే వైద్య రంగంలో కూడా మరో ఆసు పత్రి నిర్మాణానికి కృషి చేస్తానని, తాగునీటి సమస్యను ఏ గ్రామంలో లేకుండా జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగునీటి సౌకర్యం కల్పించేలా కృషి చేస్తానన్నారు. చంద్రబాబునాయుడు ఏర్పాటు అయిన ఎన్డీయే ప్రభుత్వం వంద రోజుల్లో ఐదు పథకాలను దిగ్విజయంగా చేపట్టిందన్నారు. అన్నా క్యాంటీన్ల ద్వారా 5 రూపాయలకే భోజనం ఇచ్చి పేద వారి కడుపును నింపుతున్నామన్నారు. గత ప్రభుత్వం అన్ని రంగాలను నిర్లక్ష్యం చేసి రాష్ట్రాన్ని అదోగతిపాలు చేసిందని, అప్పుల ఊబిగా 12 లక్షల కోట్లను చేసిందన్నారు. కేవలం తమ అనుచర గణానికి దోచిపెట్టడానికి జగన్‌కు సరిపోయిందన్నారు. పవిత్రమైన పుణ్య క్షేత్రమైన తిరుపతి లడ్డు విశిష్టతను మసకబారేలా చేశారని, ఇందుకు వెంకటేశ్వరస్వామి ఆయనను శిక్షించారన్నారు. అందుకు నిదర్శనమే తన ప్రభుత్వాన్ని కూలదోసుకున్నాడన్నారు. తాడిమర్రి మండలంలో అన్ని గ్రామాల్లో పర్యటించి తనను గెలిపించినందుకు కృతజ్ఞత భావంతో అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తానన్నారు. మండలంలోని పెన్నదరి గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. గత ఎమ్మెల్యే తన స్వార్థం కోసం తాడిమర్రి మీదుగా తిమ్మంపల్లి గ్రామానికి వెళ్లడానికి రోడ్డు ఇరుకగా ఉందన్న నెపంతో ప్రభుత్వ అనుమతి లేకుండా కలెక్టర్, ఆర్ అండ్ బి అధికారుల అనుమతి లేకుండా ఏక పక్షంగా వ్యవహరించి పోలీస్‌స్టేషన్ దగ్గర నుంచి ఉన్నత పాఠశాల వరకు వంద ఇళ్లను నేలమట్టం చేశారన్నారు. ఇళ్లు కోల్పోయిన బాధితులకు, స్థలాలు కోల్పోయిన బాధితులకు పరిహారం చెల్లించకుండా దౌర్జన్యంగా బుల్డోజర్లతో కూల్చి వేశారన్నారు. అలాగే ప్రార్థన మందిరం పీర్ల చావిడి, కన్యకపరమేశ్వరి ఆలయానికి కూడా వదిలి పెట్టకుండా దౌర్జన్యంగా కూల్చేశాడన్నారు. అందుకే కేతిరెడ్డి కూడా దేవుళ్లు, ప్రజలు ఆగ్రహానికి బలైపోయి ఎమ్మెల్యేగా పదవీచితుడు అయ్యారన్నారు. ఈకార్యక్రమంలోఎండిఓ విజయ లక్ష్మి, ఆత్మకూరు బిసి సెల్ నాయకులు ముసుగు శ్రీనివాసులు, బిజెపినాయకులు గంగలకుంట గోపాల్‌రెడ్డి, సురేష్, బిజెపి నాయకులు మ ండల అధ్యక్షులుపోతులయ్య,రామాంజినేయులు, చంద్ర మోహన్, వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తాడిమర్రి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**పొలం పిలుస్తోంది పోస్టర్ల ఆవిష్కరణ :**

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆవిష్కరించారు. రైతు ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం అని, రైతుకలు కావాల్సిన అన్ని సమాచారాలు వ్యవసాయ శాఖ అందిస్తోందని, ప్రతి రైతు వ్యవసాయ శాఖ ఇచ్చే సూచనలు పాటిస్తూ, దిగుబడి పెంచుకుని లాభార్జన గడించాలని కోరారు. ఈ సందర్భంగా ఏఓ రమా దేవి మాట్లాడుతూ.. 14 గ్రామ పంచాయితీల్లో చేపట్టిన ప్రణాళికలను ఆయనకు అందజేశారు. అనంతరం మొక్కలను నాటి, నీరు పోశారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార ్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి, ధర్మవరం కమతం కాటమయ్య, ఆర్డిఓ వెంకటరామిరెడ్డి, తాడిమర్రి మండల టిడిపి కన్వీనర్ కూచి రాము, టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష, మాజీ కన్వీనర్ మల్లప్పగారి కేశవరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లికార్జున, నిడిగల్లు సర్పంచు భూషణ్, పెన్నిదరి సర్పంచు విశ్వనాథ్, ఈడిగ భాస్కర్‌గౌడ్, గణేష్, రవి, ఆనంద్, గంగాధర్, బిసి వెంకటేష్, నగేష్, రైస్ మిల్ ప్రసాద్, మోహన్‌గౌడ్, మాజీ సర్పంచు రాము, రేణుక, పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో మల్టీలెవెల్ పార్కింగ్‌లు ఏర్పాటు చేయాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



బ్రిడ్జి కింద పార్కింగ్ స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** అనంతపురం నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్‌లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం నగరంలోని టవర్‌క్లాక్ వద్ద నున్న బ్రిడ్జి కింద పార్కింగ్ స్థలాన్ని, పాతూరులో వున్న తాడిపత్రి బస్టాండ్ సర్కిల్ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ మల్టీ లెవెల్ పార్కింగ్‌లను ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందుకోసం స్థలాలను గుర్తించాలన్నారు. 30+30 బైకులు, 10+10 నాలుగు చక్రాల వాహనాలు, 10+20 మిక్స్‌డ్ వాహనాలు పార్కి ంగ్ చేసేందుకు స్థలాలను గుర్తించాలన్నారు. ఒక్కో మల్టీలెవెల్ పార్కి ంగ్‌ను 50 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. టవర్ క్లాక్ వద్ద బ్రిడ్జి కింద ఖాళీ స్థలంలో గ్రీనరీ ఏర్పాటు చేయాలన్నారు. అంతక ుముందు కోర్టురోడ్డులో వున్న పబ్లిక్ హెల్త్ ఎస్ఇ కార్యాలయం కాంపౌండ్‌లో వున్న నాలా ట్రాక్టర్ ట్రాలీని, జెసిబిలను పరిశీలించారు. ఎన్‌క్యాప్ నిధులు 10 లక్షలతో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కింద ట్రాలీ తీసుకురావడం జరగగా 15వ ఫైనాన్స్ కింద ఒక్కోటి 35 లక్షల రూపా యలతో జెసిబిలను తీసుకరావడం జరిగిందన్నారు. నగరంలో క్లీన్‌నెస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలన్నారు. ట్రాలీ, జెసిబిలపై అనంతపురం మున్సిపల్ కార్పోరేషన్ పేర్లు వ్రాయాలని కార్మికులకు డ్రెస్, హెల్మెట్ అందిం చాల న్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ నాగరాజు, ఈఈ సూర్యనారాయణ, డిఇ సుభాష్‌చంద్రబోస్, తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు పనిచేసిన సిఫార్సులు-బదిలీల్లో మార్పులు..!

## -19 మంది డిప్యూటీ తహశీల్దార్ల బదిలీల్లో చేర్పులు, మార్పులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** ప్రజాప్రతినిధులు, అధికారపార్టీనేతల సిఫార్సు లేఖలు ఎట్టకేలకు పనిచేశాయి. 19 మంది డిప్యూటీ తహశీల్దార్ల బదిలీల్లో మార్పులు చేర్పులు చేస్తూ జిల్లా కలెక్టర్ తాజాగా ఉత్తర్వులు వెలువరించారు. సిఫార్సులను పరిగణిలోకి తీసుకోకుండా ఇదివరకు ఉత్తర్వులు వెలువడిన విషయం తెలిసిందే. ఉరవకొండ డీటీ (ఆర్ఎస్) ఎం.నరేష్‌కుమార్‌ను ఇదివరకు ఉరవకొండలోనే డీటీగా నియమించగా తాజా ఉత్తర్వుల్లో ఆయన్ను వజ్రకరూరు డీటీగా నియమించారు. కళ్యాణదుర్గం డీటీ (ఆర్ఎస్) పి.భోగనగౌడ్‌ను ఇదివరకు వజ్రకరూరు డీటీగా నియమించగా తాజా ఉత్తర్వుల్లో ఉరవకొండ డీటీగా నియమించారు. ఉరవకొండ డీటీ (ఆర్ఎస్) జి.మునీంద్రను ఇదివరకు బెలుగుప్ప డీటీగా నియమించగా తాజా ఉత్తర్వుల మేరకు బ్రహ్మసముద్రం (ఆర్ఎస్) డీటీగా నియమించారు. కళ్యాణదుర్గం ఆర్డీఓ కార్యాలయం డీటీ (సీఎస్) బి.రత్నశ్యామ్ రాయ్‌ను ఇదివరకు గుమ్మగట్ట డీటీగా నియమించగా తాజా ఉత్తర్వుల్లో బొమ్మనహాల్ డీటీగా నియమించారు. అనంతపురం పీఏబీఆర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎల్ఏ డీటీ ఎం.కె.కిరణ్‌కుమార్‌ను ఇదివరకు బొమ్మనహాల్ డీటీగా నియమించగా తాజా ఉత్తర్వుల్లో అనంతపురం డీఎస్ఓ కార్యాలయం సీఎస్‌డీటీ నియమించారు. అనంతపురం అర్బన్ డిప్యూటీ తహశీల్దార్ (ఆర్) డి.రాజాను ఇదివరకు తాడిపత్రి డీటీగా నియమించగా తాజా ఉత్తర్వుల మేరకు ఇదివరకటి స్థానంలోనే నియమించారు. శింగనమల డీటీ (ఆర్) కె.ప్రకాష్‌రావును ఇదివరకు అనంతపురం అర్బన్ డీటీగా నియమించగా తాజా ఉత్తర్వుల మేరకు అనంతపురం రూరల్ డీటీగా నియమించారు. అనంతపురం డీఎస్ఓ కార్యాలయం సీఎస్‌డీటీ/సీపీడీటీ జి.సోమశేఖర్‌ను ఇదివరకు అనంతపురం రూరల్ డీటీ (ఆర్)గా నియమించగా తాజా ఉత్తర్వుల మేరకు తాడిపత్రి డీటీ (ఆర్)గా నియమించారు. బ్రహ్మసముద్రం డీటీ కె.క్రిష్ట (ఆర్ఎస్)ను తాజా ఉత్తర్వుల మేరకు రాప్తాడు డీటీగా (ఆర్ఎస్)గా నియమించారు. బెలుగుప్ప డీటీ (ఆర్ఎస్) జి.బేబి సురేఖను ఇదివరకు రాప్తాడు డీటీగా (ఆర్ఎస్)గా నియమించగా తాజా ఉత్తర్వుల మేరకు బెలుగుప్ప డీటీ (ఆర్ఎస్)గా నియమించారు. అనంతపురం అర్బన్ డీటీ (ఆర్ఎస్) టి.దివాకర్ రెడ్డిను ఇదివరకు బొమ్మనహాల్ డీటీ (ఆర్ఎస్)గా నియమించగా తాజా ఉత్తర్వుల మేరకు గార్లదిన్నె డీటీ (ఆర్ఎస్)గా నియమించారు. గార్నదిన్నె డీటీ (ఆర్ఎస్) పి.లక్ష్మికాంత్ నాయక్‌ను బొమ్మనహాల్ డీటీ (ఆర్ఎస్)గా నియమించారు. అనంతపురం డీఎస్ఓ కార్యాలయం సీఎస్‌డీటీ/సీపీడీటీ పి.దుర్గా ప్రసాద్‌ను ఇదివరకు కళ్యాణదుర్గం ఈడీటీగా నియమించగా తాజా ఉత్తర్వుల మేరకు కళ్యాణదుర్గం సీఎస్‌డీటీగా నియమించారు. అనంతపురం అర్బన్ ఈడీటీ ఆర్.ఎన్.దివాకర్ రావును ఇదివరకు అనంతపురం డీఎస్ఓ కార్యాలయంకు బదిలీ చేయగా తాజా ఉత్తర్వుల మేరకు అనంతపురం అర్బన్ ఈడీటీగానే కొనసాగిస్తూ ఉత్తర్వులు వెలువరించారు. శ్రీ సత్యసాయి జిల్లా డీటీ ఎన్.అరుణను ఇదివరకు అనంతపురం జిల్లాకు కేటాయించగా తాజా ఉత్తర్వుల మేరకు అనంతపురం హెచ్ఎల్‌సీ ఎస్‌డీసీ కార్యాలయం డీటీగా నియమించారు. శ్రీ సత్యసాయి జిల్లా రీసర్వే డీటీ డి. ప్రసాద్‌ను ఇదివరకు అనంతపురం జిల్లాకు కేటాయించగా తాజా ఉత్తర్వుల మేరకు కూడేరు డీటీ (ఆర్ఎస్)గా నియమించారు. అనంతపురం డీఎస్ఓ కార్యాలయం సీఎస్‌డీటీ కె.పద్మావతిను ఇదివరకు కళ్యాణదుర్గం ఆర్డీఓ కార్యాలయం డీటీగా నియమించగా తాజా ఉత్తర్వుల మేరకు అనంతపురం ల్యాండ్ రిఫామ్స్ స్పెషల్ తహశీల్దార్ కార్యాలయం డీటీ నియమించారు. కంబదూరు సీఎస్‌డీటీ జి.విజయలక్ష్మిను ఇదివరకు అనంతపురం డీఎస్ఓ కార్యాలయం సీఎస్‌డీటీగా నియమించగా తాజా ఉత్తర్వుల మేరకు గుమ్మగట్ట డీటీ (ఆర్)గా నియమించారు.

**18 మంది సీనియర్ అసిస్టెంట్లు, ఎంఆర్ఐల బదిలీల్లోనూ మార్పులు:**

జిల్లాలోని 18 మంది సీనియర్ అసిస్టెంట్లు, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ల బదిలీల్లోనూ మార్పులు, చేర్పులు చేస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. అనంతపురం అర్బన్ ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ టి.యోగేంద్ర ప్రసాద్‌ను అనంతపురం రూరల్ తహశీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు. పుట్లూరు తహశీల్దార్ కార్యాలయం ఎస్ఏ ఎన్.కీర్తి సాగర్‌ను పుట్లూరు ఎంఆర్ఐగా నియమించారు. పుట్లూరు ఎంఆర్ఐ బి.క్రిష్టప్పను అక్కడే సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు. రాప్తాడు ఎంఆర్ఐ జి.సి.హేమావతిను ఇదివరకు పామిడి ఎంఆర్ఐగా నియమించగా తాజా ఉత్తర్వుల మేరకు గార్లదిన్నె ఎంఆర్ఐగా నియమించారు. పెద్దపప్పూరు ఎంఆర్ఐ జె.సుమేల్ బెనర్జీను ఇదివరకు గార్లదిన్నె ఎంఆర్ఐగా నియమించగా తాజా ఉత్తర్వుల మేరకు పామిడి ఎంఆర్ఐగా నియమించారు. అనంతపురం హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్‌డీసీ కార్యాలయం ఎస్ఏ టి.జచాంద్‌బాషాను కళ్యాణదుర్గం ఎంఆర్ఐగా నియమించారు. విడపనకల్లు ఎస్ఏ హెచ్.వన్నప్పను గుంతకల్లు ఆర్డీఓ కార్యాలయం ఎస్ఏగా నియమించారు. బెలుగుప్ప ఎంఆర్ఐ పి.నగేష్‌బాబును ఇదివరకు వజ్రకరూరు ఎంఆర్ఐగా నియమించగా తాజాగా కూడేరు ఎంఆర్ఐగా నియమించారు. కూడేరు ఎంఆర్ఐ ఎస్.రామ్‌ప్రసన్నను పెద్దపప్పూరు ఎంఆర్ఐగా నియమించారు. అనంతపురం కలెక్టరేట్ ఎస్ఏ కె.గురుప్రసాద్‌ను ఇదివరకు గుంతకల్లు ఎస్ఏగా నియమించగా తాజా ఉత్తర్వుల మేరకు విడపనకల్లు ఎస్ఏగా నియమించారు. అనంతపురం పీఏబీఆర్ ఎస్‌డీసీ ఎల్ఏ స్పెషల్ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌ను ఇదివరకు బెలుగుప్ప ఎంఆర్ఐగా నియమించగా తాజా ఉత్తర్వుల మేరకు ఇదివరకటి స్థానంలోనే నియమించారు. అనంతపురం పీఏబీఆర్ ఎల్ఏ స్పెషల్ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ కె.శైలజను ఇదివరకు పెద్దవడుగూరు ఎస్ఏగా నియమించగా తాజా ఉత్తర్వుల మేరకు యాడికి ఎస్ఏగా నియమించారు. యాడికి సీనియర్ అసిస్టెంట్ జె.లక్ష్మిదేవిను తాడిపత్రి ఎన్నికల విభాగం ఎస్ఏగా నియమించారు. అనంతపురం రూరల్ తహశీల్దార్ కార్యాలయం ఎస్ఏ బి.ఈశ్వర్‌రెడ్డిను ఇదివరకు తాడిపత్రి ఎన్నికల విభాగం ఎస్ఏగా నియమించగా తాజా ఉత్తర్వుల మేరకు పీఏబీఆర్ ఎస్‌డీసీ ఎల్ఏ కార్యాలయం స్పెషల్ ఆర్ఐగా నియమించారు. కణేకల్లు ఎస్ఏ పి.గోవిందరెడ్డిను ఇదివరకు బొమ్మనహాల్ సీనియర్ అసిస్టెంట్‌గా నియమించగా తాజా ఉత్తర్వుల మేరకు శెట్టూరు ఎస్ఏగా నియమించారు. రాయదుర్గం ఎన్నికల విభాగం ఎస్ఏ టి.రామాంజినేయులును ఇదివరకు గుమ్మగట్ట ఎస్ఏగా నియమించగా తాజా ఉత్తర్వుల మేరకు గుమ్మగట్ట ఎంఆర్ఐగా నియమించారు. అనంతపురం హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్‌డీసీ ఎల్ఏ కార్యాలయం స్పెషల్ ఆర్ఐ ఎం.యువతేజ మణికంఠను ఇదివరకు అనంతపురం అర్బన్ తహశీల్దార్ కార్యాలయం ఎంఆర్ఐగా నియమించగా తాజా ఉత్తర్వుల మేరకు అనంతపురం కలెక్టరేట్‌కు ఎస్ఏగా నియమించారు. జి.రమాదేవిను బెలుగుప్ప ఎంఆర్ఐగా నియమించారు.

# లూటీ చేస్తున్న లాఠీ..!

- కేసుల వెంట కాసుల పంట.
- కాపాడాల్సిన వాడే కట్టుతప్పుతున్నాడు.
- నవ్వులపాలవుతున్న నాలుగో సింహం



**తాడిపత్రి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో ఆ అధికారి తీరు వివాదాస్పదంగా మారుతోంది. చట్టం తన చుట్టమన్నట్లు రెచ్చిపోతున్న తాడిపత్రి సబ్‌డివిజన్ పరిధిలోని ఓ స్టేషన్ హౌస్ అధికారి వ్యవహారశైలిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ అధికారి పరిధిలో ఇటీవల వెలుగు చూసిన కొన్ని ఉదంతాలపై సామాన్య ప్రజలే గాక నాయకులు, పోలీసు సిబ్బంది విస్తుపోతున్నారు. ఆ అధికారి అడ్డగోలు వ్యవహారాలు పోలీసు శాఖ ప్రతిష్టకు మచ్చ తెచ్చేలా ఉన్నాయని, అతని పరిధిలో అక్రమార్జన సర్వసాధారణంగా మారిందనే వాదనలు వినిపిస్తున్నాయి. శాంతి భద్రతలను అడ్డం పెట్టుకొని ధనార్జనే ధ్యేయంగా లూటీ చేస్తున్న ఆ అధికారి తీరు 'పటాస్' చిత్రంలో ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు అనేలా ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు. మీ స్టేషన్ పరిధిలో నడుస్తున్న జూదాన్ని అరికడతారా.. లేకుంటే అవి ఎక్కడెక్కడ నడుస్తున్నాయో నన్నే చెప్పమంటారా అంటూ ఓ ప్రజా ప్రతినిధి ఆ అధికారిని ప్రశ్నించడం,ఆ అధికారి తీరు గ్రామాల్లో కక్షలను పెంచేలా, వివాదాస్పదంగా ఉందని మాజీ ఎమ్మెల్యే జిల్లా పోలీసు అధికారికి ఫిర్యాదు చేయడం ఆ అధికారి తీరుకు అద్దం పడుతోంది.

**:వెలుగులోకి ఆ లాఠీ అక్రమాలు..!**

ఆ స్టేషన్ పరిధిలో వేదికలెక్కితే చాలు వేదాలు వల్లించే ఓ చోటా నాయకుడు జూదం నిర్వహిస్తున్నాడనే సమాచారం అదే పార్టీకి చెందిన మరో నాయకుని ద్వారా ఓ పోలీసు విభాగానికి, వారి నుంచి ఆ అధికారికి చేరింది. దీంతో ఆయన దాడి చేయడం, అక్కడికక్కడే ఆ నాయకుడిచ్చిన రూ. 1 లక్షతో జేబు నింపుకొని, మరుసటి రోజు మరో రూ. 60 వేలతో చేయి తడుపుకొని ఆ కేసును గుట్టు చప్పుడు కాకుండా అటకెక్కించేయడం చకచకా జరిగిపోయాయనే ఆరోపణలున్నాయి.

అదే అధికారి పరిధిలో ఓ వ్యక్తి తన ఊరిలోని యువకులకు వినాయక చవితి సందర్భంగా మద్యం పంపిణీ చేద్దామని మరో వ్యక్తితో కలిసి కర్ణాటక నుంచి మద్యం తరలిస్తుండగా ప్రత్యేక పోలీసుల సమాచారంతో ఓ తనిఖీ కేంద్రం వద్ద ఆ స్టేషన్ సిబ్బంది పట్టుకున్నారు.ఆ మద్యం తెస్తున్న వ్యక్తిని మద్యంతో పాటు విలేకరుల ఎదుట ప్రదర్శించకుండా చేయడానికి, మరో వ్యక్తిని ఈ కేసు నుంచి తప్పించడానికి తన చేతివాటం ప్రదర్శించినట్లు విమర్శలు వెల్లువెత్తాయి. ఈ రెండు సంఘటనలను తలచుకొని ప్రత్యేక పోలీసు శాఖ అందించే సమాచారం ఆ అధికారికి ఆదాయ మార్గాలు చూపడానికా, శాంతి భద్రతలను కాపాడటానికా అంటూ పోలీసుల్లోనూ, జనంలోనూ చర్చ సాగుతోంది.

ఆ అధికారి స్టేషన్ పరిధిలో గతంలో జరిగిన ఓ పేకాటదాడిలో పట్టుకున్న ఓ ద్విచక్ర వాహనాన్ని స్టేషన్‌లో భద్రపరిచారు. ఆ వాహనంపై దర్యాప్తును గాలికి వదిలేయడంతో ఉన్నతాధికారుల ఒత్తిడి పెరగింది.నెల కిందట స్వాధీనం చేసుకొని స్టేషన్‌లో అదీ పోలీసుల రక్షణలో ఉంచిన వాహనం తాజాగా జరిపిన మరో పేకాట దాడిలో నిందితులతో పాటు పట్టుపడిందని ఎఫ్ఐఆర్ చేసి ఆ వాహనం కథను సుఖాంతం చేయడం ఆయనకే చెల్లింది. స్టేషన్‌లో ఉన్న వాహనం మళ్లీ పేకాట కేంద్రం వద్దకు ఎలా వెళ్లిందనేది ప్రశ్నార్థకంగా మారింది.

చౌక బియ్యం వ్యాపారస్తుల నుంచి నెలకు రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్న ఆ అధికారి అక్రమ మద్యం, నాటుసారా విక్రయాలు విచ్చల విడిగా సాగుతున్నా నామమాత్రపు దాడులతో మమ అనిపిస్తున్నాడని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ స్టేషన్‌లోకి తన అనుమతి లేనిదే విలేకరులు గాని, నాయకులు గాని రాకూడదంటూ ఉన్నతాధికారులు నిర్దేశించిన 'ఫ్రెండ్లీ పోలీసింగ్' ను అపహాస్యం చేస్తున్న ఆయన తీరు విమర్శలకు దారితీస్తోంది.

తన వద్దకు వచ్చే కేసులకు కౌంటర్ కేసులు కట్టించడంలోనూ, కేసుల నమోదులో తీవ్ర జాప్యం చేసి పంచాయతీలకు తెరతీయడంలోనూ ఆ అధికారి సిద్ధహస్తుడనే ఆరోపణలు ఉన్నాయి. సైన్యంలో పనిచేసే ఓ సిపాయి తన గుర్తింపు కార్డు దుర్వినియోగమైందని ఫిర్యాదు చేస్తే అయిదు రోజుల పాటు స్టేషన్ చుట్టూ తిప్పుకొని, కొందరు చోటా నాయకుల పంచాయితీలకు అవకాశమిచ్చిన తర్వాత కేసు నమోదు చేశాడు. ఓ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదులో తీవ్రజాప్యం చేస్తున్నాడని బాధితులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆగ్రహించడంతో ఈ కేసుతో పాటు కౌంటర్ కేసు నమోదు చేయడం వివాదాస్పదంగా మారింది. తన స్టేషన్ పరిధిలోని అత్యంత సమస్యాత్మక గ్రామంలో ఓ వర్గం మరో వర్గం నాయకుని ఇంటిపై దాడిచేసి ఖరీదైన వాహనాన్ని ధ్వంసం చేస్తే బాధితుడే సదరు వాహనాన్ని స్వయంగా ధ్వంసం చేసుకున్నాడని కౌంటర్ కేసు నమోదు చేయించడానికి ఆ అధికారి ఎనలేని ఉత్సాహం చూపినట్లు మాజీ ప్రజాప్రతినిధి జిల్లా ఉన్నతాధికారికి ఫిర్యాదు చేయడం విశేషం.

ఃతగిన సిబ్బంది ఉన్నప్పటికీ తన వాహనానికి ఏర్పాటు చేసుకున్న ఓ ప్రయివేటు వ్యక్తి మామూళ్లకు దళారిగా వ్యవహరించడం, ఆ దళారి కానిస్టేబుళ్లు, హోమ్‌గార్డులపై పెత్తనం చెలాయిస్తుండటంతో సిబ్బంది తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తన స్టేషన్ పరిధిలో నిర్మిస్తున్న ఓ నిర్మాణం పేరుతో నలుగురు నిందితులతో రూ. 40 వేలు, ఇసుక వాహనంతో రూ.20 వేలు, మరో ఇసుక ట్రాక్టర్‌తో రూ. 15 వేలు, ఇద్దరు మట్కా నిందితులు, ఓ బెల్లం వ్యాపారితోనూ భారీ మొత్తంలో సొమ్ము తిన్నట్లు వాదనలు వినిపిస్తున్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే లెక్కలేనన్ని అక్రమాలకు పాల్పడుతూ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులను అమర్యాదగా మాట్లాడుతూ చట్టానికి చెడ్డపేరు మూటగట్టాడు. ఇలాంటి అధికారిని తామెన్నడూ చూడలేదని ఆ స్టేషన్ పరిధిలోని జనం గగ్గోలు పెడుతున్నారంటేనే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితులపై ఉన్నతాధికారులు విచారించి చట్టమంటే జనంలో గౌరవ భావం పెంపొందేలా చర్యలు తీసుకోవాలని ఆ స్టేషన్ పరిధిలోని ప్రజలు కోరుతున్నారు.

# పిల్లలపల్లి గ్రామ సభలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మీ

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న స్పెషల్ అఫీసర్

మండలంలోని పిల్లలపల్లి సచివా లయంవద్ద గురు వారం ఏర్పాటు చేసిన విజన్ స్వర్ణాంధ్ర 2024, స్వచ్ఛ హి సేవా, ఇదిమంచి ప్రభు త్వంపై గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్న మండల స్పెషల్ అఫీసర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ విజన్ స్వర్ణాంధ్ర 2024కు అంధ్రప్రదేశ్ అత్యంత అభివృద్ధి జరగాలన్నదే ప్రభుత్వ అక్ష్యంఅని అన్నారు.ఇందుకు అనుగుణంగా ప్రజలు తమ అభిప్రాయాలు క్యూఅర్‌కోడ్‌తో విజన్ 2024 అభివృద్ధికి ప్రతిఒక్కరూ మత అభిప్రాయాలను తెలపాలని అన్నారు.ప్రలి గ్రామం స్వచ్ఛతగా వుండాలన్నది ప్రభుత్వ ముఖ్యఉద్దేశం అన్నారు ఇందుకు అనుగుణంగా స్వచ్ఛత హి సేవా కార్యక్రమంను చేపట్టాలని అన్నారు. మండల ప్రగతి నివేదిక మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవిందప్ప,ఎంపిడీఓ దాసానాయక్,ఏఓ నందకిశోర్,పంఛాయితీ కార్యదర్శి కవిత,ఉపాది సిబ్బంది వండరీష్,అమరేష్,అవినాష్,మంజు,రవి,వన్నూరుస్వామి,వెలుగు సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కోనాపురంలో గ్రామసభ

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త,



గ్రామసభ దృశ్యం

మండలంలోని కోనాపురంలో యస్‌డ బ్లూపీసివద్ద గురువా రం సర్పంచ్ మల్లేల వనిత అధ్యక్షతన స్పెషల్ అఫీసర్ విజ యక్రిష్ణ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన విజన్ స్వర్ణాంధ్ర 2024 కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్యేక అధికారి విజన్ స్వర్ణాంధ్ర 2024కు అంధ్రప్రదేశ్ అత్యంత అభివృద్ధి జరగాలన్నదే తెదేపాఅక్ష్యంఅని అన్నారు.ఇందుకు అనుగుణంగా ప్రజలు తమ అభిప్రాయాలు క్యూఅర్‌కోడ్‌తో విజన్ 2024 అభివృద్ధికి ప్రతిఒక్కరూ తమ అభిప్రాయాలను తెలపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తెదేపా నాయకులు క్లస్టర్ ఇన్‌ఛార్జ్ ఓబుళేష్,మాజి ఎంపిటీసి కరేగౌడ,స్కూల్ కమిటీ చైర్మెన్ సోమశేఖర్,డీలర్ నల్లమల్ల అక్కన్న,చన్నమల్ల, హనుమంత రాయుడు, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కాళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

- ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి

లేపాక్షి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



తహశీల్దార్ కార్యాలయం ముందు బైటాయించిన విద్యార్థులు

లేపాక్షి ప్రభుత్వ జూనియర్ కళాశా లలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరుతూ ఏఐఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశే ఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ కార్యాలయం ముందు విద్యార్థులుబైటాయించి నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థుల ఆకలి తీర్చే మధ్యాహ్న భోజనం పథకాన్ని గత ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మధ్యాహ్న భోజనాన్ని ఖచ్చితంగా అమలు చేసి విద్యార్థుల ఆకలి తీర్చాలని కోరారు. అదేవిధంగా మరుగుదొడ్లు, బాయిలెట్లను రీమోడల్ చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వీర్యం చేస్తే రాబోయే రోజుల్లో విద్యార్థులతోకలిసి పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామ న్నారు. అనంతరం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, నియోజకవర్గం అధ్యక్షులు దేవరాజ్, కోశాధికారి పవన్, నాయకులు వసంత్, జావిద్‌నూర్, గిరి, అమీన్, నితీష్, తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షిని పరిశుభ్రంగా ఉంచుకుందాం

లేపాక్షి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రపంచ ప్రఖ్యాతిగాం చిన లేపాక్షిని పరిశుభ్రంగా వుంచుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఇఒఆర్‌డి శివన్న, పంచా యతీ కార్యదర్శి రమేష్ దుకాణదారులకు సూచించా రు. గురువారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని లేపాక్షిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ బేకరీ ముందు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణదారులు వ్యర్థాలు రహదారిపైకి వేయరాదన్నారు. ప్రతి ఒక్కరూ డస్ట్‌బిన్ ఏర్పాటు చేసుకుని అందులో వేయాలన్నారు. చెత్తను పంచాయతీ కార్మికులు దుకాణాల వద్దకు వచ్చి సేకరించడం జరుగుతుందన్నారు. లేపాక్షి పరిశుభ్రత మనందరి బాధ్యతని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# ఓరియంటల్ విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

లేపాక్షి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



పూజితను అభినందిస్తున్న ఉపాధ్యాయుడు

మండల కేంద్రమైన లేపాక్షిలోని ఓరియంటల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పూజిత అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు విసిసి గిరి, పిడి సురేష్‌కుమార్ తెలిపారు. ఇటీవల జరిగిన పోటీల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి అనంతపురం జిల్లా తరుపున పూజిత ఎంపికైంది. గుంటూరు జిల్లా వినుకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పూజిత పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన పూజితను గురువారం ప్రధానోపాధ్యాయులు, పిడి, విద్యార్థులు సత్కరించారు.

# లేపాక్షి ఆలయంలో త్వరలో సినిమా షూటింగ్

-దర్శకుడు వెంకటనరసింహరాజు

లేపాక్షి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న దర్శకుడు

ప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన లేపాక్షి ఆలయంలో చారిత్రక నేపథ్యంలో ఓ సిని మాను నిర్మించను న్నట్లు సినీ దర్శకుడు వెంకటనరసింహ రాజు తెలిపారు. లేపాక్షి టూరిజం భవనంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు నిర్మించిన శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి జీవితచరిత్ర సినిమాలో పొందుపరిచిన పలు అంశాలను తాను నిర్మించే సినిమాల్లో పొందుపర్చడం జరుగుతుందన్నారు. లేపాక్షి ఆలయంతోపాటు పరిసరప్రాంతాలను కూడా పరిశీలించడం జరిగింద న్నారు. తాను నిర్మించే సినిమాకు రాయలసీమ ప్రాంతంలో సన్నివేశాలు చిత్రీకరించడం జరుగుతుందన్నారు. తన ఈసినిమాతోపాటు బావబావమ రిది, అమ్మానాన్న, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జీవిత చరిత్రలను సినిమా రూపంలోకి తీసుకరావడం జరుగుతుందన్నారు. దసరా పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో శ్రీవీరబ్రహ్మేం ద్రస్వామి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జీవిత చరిత్ర సినిమాలను షూటింగ్‌చేయడం జరుగుతుందన్నారు.లేపాక్షిలో సుమన్‌హీరోగా శ్రీవీం బ్రహ్మేంద్రస్వామి సినిమా షూటింగ్‌ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇందులో హీరోయిన్ ఇంద్రజ కూడా నటించడం జరుగుతుందని దర్శకుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, హనుమంతప్ప, బాబా, అంజనరెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించాలి..

## సొంత భవనాలను ఏర్పాటు చేయాలి...

రాయదుర్గం, సెప్టెంబర్, 26 ప్రభాతవార్త:



మంత్రికి వినతిపత్రం అందిస్తున్న ఎఐఎస్‌ఎఫ్ నాయకులు

రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా 8 బీసీ హాస్టల్స్ ఉన్నాయి. 6 హాస్టల్‌కి సొంతభవనాలు ఏర్పాటు చేయా లని ఎఐఎస్‌ఎఫ్ అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శి ఆంజ నేయులు డిమాండ్ చేశారు. గురువారం మంత్రి రాయదుర్గం పర్యటనలో భాగంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్ విద్యార్థ లకు పెండింగ్ లో ఉన్న మెస్ ఛార్జీలు విడుదల చేయాలని కోరారు. పాతబడిన ప్రభుత్వ హాస్టల్ భవనాలకు సొంత భవనాలు కేటాయించి, వాటి మరమ్మత్తుల కోసం నిధులు విడుదల చేయాలని తెలిపారు. గోనబావి గ్రామంలో అర్థాంతరంగా నిలిచిపోయిన బిసి మహిళ గురుకుల పాఠశాలకు సొంత భవనం ఏర్పాటు చేయాలనీ కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మెటిక్ ఛార్జీలు రూ. 2,500 రూపాయలు పెంచాలని తెలిపారు. కళ్యాణదుర్గం వియోజకవర్గం కుందుర్పి మండలంలో ఉన్న బిసి గురుకుల పాఠశాలకు సొంత భవనం ఏర్పాటు చేయాలని, అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మకు వినతీపత్రం అందజేస్తు విద్యార్థిని విద్యార్థులు పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు శశికుమార్, తాలూకా కోశాధికారి దినకర్, తాలూకా ఉపాధ్యక్షులు మాధవ్ తదితరులుపాల్గొన్నారు. తాలూకాఅధ్యక్షులు శశికుమార్, కోశాధికారి దినకర్, ఉపాధ్యక్షులు మాధవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

# చిరుత సంచారంతో భయాందోళనలో గ్రామస్థులు

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



కల్యం కొండపై ఉన్న చిరుత

మండల పరిధిలోని కల్యం గ్రామ సమీపంలో ఉన్న కొండలో చిరత సంచరిస్తోందని దీంతో గ్రామస్థులు భయాందోళ న చెందుతున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు. గురువారం ఉదయం కొండలో రాళ్లు కొట్టేందుకు వెళ్లిన వడ్డేర్లు కొండ పైన ఉన్న చిరుతను చూసి భయాందోళనకు గుర్యైయ్యారు. గత కొద్ది రోజులుగా కొండ లో చిరుత సంచరిస్తోందని గ్రామ ప్రజలు తెలిపారు. ఫారెస్టు అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. పంట పొలాలకు పనులకు వెళ్లేవారు, కొండల్లో రాళ్లుకొట్టే వారు చిరుత సంచారంతో ఆ ప్రాంతానికి వెళ్లాలంటేనే బయపడుతున్నట్లు తెలిపారు.

# ఎంపిపిగా జి.నీలావతి బాధ్యతలు స్వీకరణ



ఎంపిపి నీలావతిని సన్మానిస్తున్న వైసిపి నాయకులు

కణేకల్లు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

కణేకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఎంపిపిగా గురువారం జి.నీలా వతి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉన్న ఎంపిపి సంధ్య కొన్ని అనివార్య కారణాల వలన తమ పధవికి రాజీనామా చేసింది. అప్పటి నుండి ఎంపిపి పదవి ఖాళాగానే ఉంది. వైస్ ఎంపిపిగా ఉన్న నీలావతి ఇన్‌చార్జ్ ఎంపిపిగా బాధ్యతలు చేపట్టింది. ఈ సందర్భంగా నూతన ఇన్‌చార్జ్ ఎంపిపిగా బాధ్యతలు చేపట్టిన నీలావతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు రోడ్లు, డ్రైనేజీ, తాగునీరుకి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా సాయశక్తుల పనిచేస్తానని అన్నారు. ఎంపిపిగా బాధ్యతలు స్వీకరించిన నీలావతిని పలువురు వైసిపి నాయకులు అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మెన్ మారెంపల్లి మారెన్న, నాగరాజు, రామన్న తదితరులు శాలువా కల్పి పూలమాలలు వేసి సన్మానించారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారులు

కంబదూరు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

కంబదూరు మండల పరిధజలో తిమ్మాపురం గ్రామ సచివాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఏఓ జాఫర్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం 2005 మీద గురువారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం విధివిధానాలు రూపు కల్పన తర్వాత దరఖాస్తు చేసుకునే విధానం రుసుము చెల్లించు తదితర అంశాలపై ప్రజలకు రైతులకు సమావేశంలో తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి కృష్ణతేజ, సిరికల్చర్ అధికారి నవీన్‌కుమార్, డివిజనల్ అసిస్టెంట్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# క్షుద్రపూజలు జరగలేదు

-హిందూపురం డిఎస్‌పి మహేష్

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



మీడియాతో మాట్లాడుతున్న డిఎస్‌పి

హిందూపురం మండలం జుమాకులపల్లి వద్ద గత రెండు రోజుల క్రితం క్షుద్రపూజలు జరిగినట్లు సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తమవని అక్కడ ఎలాంటి క్షుద్రపూజలు జరగలేదని హిందూపురం డిఎస్‌పి మహేష్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జుమాకులపల్లి వద్ద క్షుద్రపూజలు జరిగాయంటూ వార్తలు వచ్చిన నేపథ్యంలో ఘటనపై విచారణ జరపడం జరిగిందని అయితే జుమాకులపల్లి గ్రామానికి చెందిన హనుమంతప్ప ఈ నెల 2వతేదీన ద్విచక్రవాహనంపై వెళుతుండగా వెనుక నుండి మరో ద్విచక్రవాహనం ఢీ కొని గాయపడ్డాడు. బాధితుడు కోమాలో వుంటూ బెంగుళూరులో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో బాధితుని కుమారుడు చింతామణికి చెందిన మునియప్ప అనే ఓ పూజారిని సంప్రదించగా ప్రమాదం జరిగిన స్థలంలో గంగమ్మ, మునీశ్వరుడి విగ్రహాలకు పూజలు చేసి పొట్టేలును బలి ఇస్తే మీ తండ్రి ఆరోగ్యం కుదుటపడుతుందని చెప్పడంతో బాధితుని కుమారుడు అక్కడ పూజలు నిర్వహించాడని కేవలం తండ్రి ఆరోగ్యం కోసం పూజలు నిర్వహించాడే తప్పా అక్కడ ఎలాంటి క్షుద్రపూజలు జరగలేదని డిఎస్‌పి వెల్లడించారు. ప్రజలు వాస్తవాలనే నమ్మాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# వరద బాధితులకు ఆర్థిక సాయం

ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



చెక్కును అందజేస్తున్న దృశ్యం

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అనేక ఇబ్బందులు విజ యవాడ నగరా నికిచెందిన వరద బాధితులకు శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణా నికి చెందిన మాన స సత్యసాంస్కృ తిక వారు ప్రజల ద్వారా బిక్షాటన చేసి పోగు చేసిన సొమ్మును ధర్మవరంరెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట శివరామిరెడ్డికి 20,650 మంత్తాన్ని చెక్కు రూపంలో అందించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ.. చిన్న వయస్సులో చదువుతోపాటు భారతీయ సంస్కృతి కలలను ఇనుమడింప చేసే విధంగా చిన్నారులకు నేర్పడం అభినందించ దగ్గ విషయమైతే మనకళలను మరిచిపోకుండా ఉండేందుకు భావితరాలకు అందించడం శుభదాయకమని తెలిపారు. వరద బాధితులకు ఇలాంటి సహాయ కార్యక్రమం చేయాలని ఆలోచన రావడం గర్వించ దగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మానస తల్లిదండ్రులతోపాటు నృత్య చిన్నారి కళాకారులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గం సబ్‌జైల్‌ను ఆకస్మికంగా తనిఖీ

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



సబ్ జైలును తనిఖీ చేస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అనంతపురం కార్యదర్శి జి.శివప్రసాద్ యాదవ్

హైకోర్టు వారి ఆదేశాలమేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అనంతపురం కార్యదర్శి జి.శివప్ర సాద్ యాదవ్ కళ్యాణదుర్గం సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఖైదీల యోగ క్షేమాలు అడిగి ఆరోగ్యం భోజన సదుపాయాల అడిగి తెలుసుకు న్నారు. టాయిలెట్స్ శుభ్రంగా ఉన్నాయా, స్టోర్‌రూమ్, కిచెన్ రూమ్, లీగల్ ఎయిడ్ క్లీనిక్ రూము మొత్తం పరిశీలించారు. సబ్ జైలు నుంచి బయటకు వెళ్లిన తరువాత అందరూ సత్ప్రవర్తనతో మెలగాలని ఖైదీలతో అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దేవేంద్ర బార్‌ప్రెసిడెంట్ హరి చక్రవర్తి, రిటైర్డ్ లాయర్‌లు తిమ్మప్ప చౌదరి, రామాంజినేయులు, ఎస్.ముత్యాలప్ప, సుదర్శన్, సబ్‌జైల్ సుపరింటెండెంట్ ధనుంజయనాయుడు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశుభ్రతతో ఆరోగ్యం



పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య విద్యా బోధకులు.

రాయదుర్గం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా అంటువ్యాధులు రాకుండా అరికట్టవచ్చని ఆరోగ్య విద్యా బోధకులు కెంచే లక్ష్మీనారాయణ తెలిపారు. గురువారం పట్టణంలోని రెండవ సచివాలయం పరిధిలోని కొరిసే కాలనీలో స్వచ్ఛ రాయదుర్గం స్వస్థ రాయదుర్గం కార్యక్రమంలలో భాగంగా వైద్య సిబ్బంది అవగాహన శిబిరం నిర్వహించారు. దోమలు పుట్టకుండా మరియు కుట్టకుండా దోమతెరలను వాడాలని, నీటి నిలువలపై మూతలు వేసుకోవాలని, వారానికి ఒకసారి డ్రైడే పాటించాలని ఆయన వివరించారు. ఈ పద్ధతులను పాటించడం వల్ల డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియ్యా నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు లింగ వివక్షత నిర్మూలనపై ఆరోగ్య బోధకులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలలో ఆరోగ్య పర్యవేక్షకులు శాంతకుమారి, లక్ష్మి, హెల్త్ సెక్రటరీలు, ఆశాలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

**కొత్తచెరువు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** మడల కేంద్రమైన కొత్తచెరువు లోని శ్రీసత్యసాయి జూనియర్ కళాశాల మైదానంలో గురువారం నియోజక వర్గ స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేసినట్లు వ్యాయమ ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈక్రీడాపోటీలలో కోకో, కబడ్డీ,వాలీబాల్,షటిల్, బ్యాడ్మింట న్, యోగ, చెస్ అథ్లెటిక్స్ మొదలగు ఆటల పోటీలను విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులు నిర్వహజంచారు. ఈ క్రీడా పోటీలలో దాదాపు 400 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయులు కె.వెంకటేష్,రామకృష్ణ,రమేష్, ఓబులేసు, వివిధ పాఠశాలల నుండి వచ్చిన కోచ్‌లు పాల్గొన్నారు.

# నవోదయ ప్రవేశపరీక్ష గడువు పెంపు

**కొత్తచెరువు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** జవహర్‌నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతి ప్రవేశ దరఖాస్తులకు గడువును అక్టోబర్ 7వ తేది వరకు పొడిగించినటుల శ్రీసత్యసాయి జిల్లా విద్యాధికారి యు.మీనక్షా ఓ ప్రకటనలో తెలియజేశారు. కావున జిల్లాలో 5వ తరగతి చదువుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఎద్దైన ఇతర సమాచారం నిమిత్తం ప్రధాన ఆచార్యులు జవహర్ నవోదయ విద్యాలయం లేపాక్షి వారి ఫోన్ 9402052201 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

# కబడ్డీలో విజేతలుగా నిలిచిన మూలకనూరు పాఠశాల విద్యార్థినిలు



విజేతలకు బహుమతులను అందజేస్తున్న దృశ్యం

కంబదూరు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని నూతమిదుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మ ండల సా థయి క్రీడా పోటీలలో బాలికల 17విభాగంలో ములకనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థినిలు విజేతలుగా రాణఙంచారని గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వరప్ప గురువారం మీడియా తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ యల్లప్ప, వైస్ చైర్మన్ దాసరి రామాంజినేయులు మీడియాతో మాట్లాడుతూ.. హర్షం వ్యక్తం చేస్తూ పిడి శివకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కరువు ఉపాధి పనులపై ఫీల్డ్ అసిస్టెంట్లకు సమావేశ కార్యక్రమం



కార్యాలయంలో మాట్లాడుతున్న గృహ నిర్మాణ అధికారి శివారెడ్డి

బెలుగుప్ప, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

మండలపరిషత్ కార్యాలయంలో గృహ నిర్మాణ అధికారి శివారెడ్డి, కరువు ఉపాధి పనులు చేసే అధికారి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు మండలపరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ.. మండలంలో ఉపాధి పనులపై బడ్జెట్, గృహ నిర్మాణానికి సంబంధించిన బిల్లులు, గృహ నిర్మాణానికి చెందిన బిల్లులు, 90 రోజులు ప్రతి కూలీ పని చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు తెలిపారు. అందులో భాగంగా ఉపాధి పనులకు సంబంధించిన అధికారి మండలంలో ఉపాధి పనులపై బిల్లులు విషయంలో తొందరగా బిల్లులు మంజూరు చేస్తామని చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం కార్డుల దరఖాస్తు కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



ఎరుకుల సుబ్బరాయుడు

కంబదూరు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో నూతన బియ్యం కార్డుల దరఖాస్తు కొరకు ప్రజలకు ప్రభుత్వం అవకాశం కల్పించాలని ఎరుకుల సంఘం కంబదూరు మండల అధ్యక్షులు ఎరుకుల సుబ్బరాయుడు గురువారం మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి అవుతున్నప్పటికీ ఇంకా దిగువ స్థాయి మద్య తరగతి ప్రజలకు, నూతన బియ్యం కార్డులు అందించకపోవడం పట్ల ప్రభుత్వం ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# కర్ణాటక రోడ్డు ప్రమాదంలో.. ఆంధ్రవాసి మృతి

కంబదూరు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



మృతి చెందిన వ్యక్తి (ఫైల్‌ఫోటో)

కర్ణాటక పరిధిలోని నాగలాపురం గేటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంధ్రవాసి మృతి చెందిన ఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కర్ణాటకకు సరిహద్దుప్రాంతంలో కంబదూరుకు చెందిన రాజ్ రాజగోపాల్(65) అనే వ్యక్తి నాగలాపురం గేటు వద్ద పని నిమిత్తం నడుచుకుంటూ వెళ్తుండగా ద్విచక్ర వాహనం ఢీకొనడంతో అతని తలకు బలమైన గాయాలయ్యాయి. దీంతో సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా అతను మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల మీడియాకు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. పేద కుటుంబం కావడంతో ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోండి

-జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయి జిల్లా నందు రోడ్డు ప్రమాదాల నిరవాణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లాస్థాయి క్లైమ్ సెటిల్మెంట్ కమిటీ, రోడ్ సెఫ్టీ కమిటీతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వమించారు.ఇందులో అడిషనల్ ఎస్‌పి ఎ.శ్రీనివాసరావు, జిల్లా రవాణ అధికారి కరుణ సాగర్ రెడ్డి, మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల మరణాలు తగ్గించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి శిక్షపడేలా చూడాలని, ప్రమాదాలు తరచూ జరిగే ప్రదేశాల్లో తగు చర్యలు తీసుకోవాలని, ఇందుకు పోలీస్, రవాణ శాఖ సమన్వయంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని సూచించారు. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తే మోటార్‌సైకిల్ చట్టాలపై విద్యార్థులకు జిల్లా విద్యాదికారి ద్వారా ప్రభుత్వ,ప్రైవేటు యాజామాన్యాల ద్వారా విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, పలు ప్రాంతాల్లో రేడియం స్టిక్కర్లు, మున్సిపాలిటీల్లో ప్రధాన కూడళ్లలో అవగాహన ఫెక్సీలు ప్రదర్శించాలని ఆదేశించారు. కదిరి-మదనపల్లి రహదారిలో రబ్బరుపట్టిలను ఏర్పాటు చేయాలని ఎన్‌హెచ్‌ఎఐ అధికారులను ఆదేశించారు. రోడ్డు భద్రత కోసం ప్రతి మూడు నెలలకు ఒక సారి అవగాహన ర్యాలీలు, శిబిరాలు నిర్వహించాలన్నారు. మున్సిపల్ కమీషనర్లతోసమీక్షా సమావేశాలు నిర్వహించుకోవాలని జిల్లా రవాణ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కదిరి ఎన్‌హెచ్ఎ అధికారి భరత్, డిఎంహెచ్‌ఓ డా.మంజువాణి, డిఇఓ మీనాక్షి, డిసిహెచ్‌ఓ తిపేంద్ర నాయక్, ఆర్‌అండ్‌బి ఎస్‌సి సంజీవరావు, పంచాయతీశాఖ మురళీమోహన్, ఆర్‌టిసి జనరల్ మేనేజర్ మధుసూధన్‌లతో పాటు జిల్లా స్థాయి క్లైమ్ సెటిల్‌మెంట్ కిమటీ మరియు రోడ్ సెఫ్టీ కమిటీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థి, కుల సంఘాల ముసుగులో చేస్తున్న దందాలను అరికట్టాలి

అనంతపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం నాయకులు జిల్లా ఎస్పి జగదీష్‌ని వారి కార్యాలయంలో కలసి విద్యార్థి, కుల సంఘాల ముసుగులో కొంతమంది యువకులు చేస్తున్న దందాల గురించి వివరించి వీరిపైన చర్యలు తసీఉకొని అరికట్టాలని అనంతపురంజిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం నేతలు గురువారం ఎస్పిని కోరారు. ఈ సందర్భంగా వారు వినతిపత్రాన్ని అందజేశారు. ఫిర్యాదులను ఎస్పీ సావధానంగా విని సానుకూలంగా స్పందించి వారిపైన వెంటనే కఠిన చర్యలు తీసుకోమని సంబంధిత డిఎస్పికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వారి ఆదేశాల ప్రకారం నేడు అనంతపురం డిఎస్పీ కార్యాలయం వారు ప్రైవేట్ సంఘ నాయకులను డిఎస్పి కార్యాలయానికి పిలిపించి విచారణ చేయడం జరిగింది. డిఎస్పీ శ్రీనివాసరావు అన్ని విషయాలు కూలంకుషంగావిని త్వరలోనే వీటన్నింటిపై కఠిన చర్యలు తీసుకుని అరికడతామని, ఇలాటివి పున రావృతం కాకుండా చూ స్తామని హామీ ఇవ్వడం జరిగింది. వెంటనే స్పందించిన అనంత పురం డిఎస్పీ శ్రీనివాసరావుకి ఎడిపి ఎస్ఎ సంఘం తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, సిఆర్‌ఓ రవీంద్రరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాఘ వేంద్ర, నగర అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, నగర కార్యదర ఇశ వజియ్‌కుమార్, కోశాధికారి జానకి రాములు, ఉప కార్యదర్శి రాజా రమేష్, మలోబన్న, మారుతి, శ్రీధర్‌రాజు, మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల సంఘం నేతలు

# ఆధారాలతో ఫిర్యాదు చేయండి

## - అంతే కానీ అసత్య ప్రచారాలు చేయొద్దండి - డిసిఓఏ మురళీకృష్ణ

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని ఆం ధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకులాల్లో/అంబేద్కర్ గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరంనకు సీట్ల భర్తీకి సంబంధించి కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ప్రవేశ పరీక్షలో 13 మార్కులు మెరిట్ లిస్ట్‌లో 18 మార్కులు వచ్చాయన్నది అసత్య ప్రచారమని డిసిఓ ఏ.మురళీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థి ఎం.అభిషేక్ కుమార్ ఎస్/ఆఫ్ హెచ్.సత్యన్నకు సీటు కోసం డిసిఓ ఆఫీసుకు వచ్చి తల్లిదండ్రులు ఇచ్చిన అర్జీలో, ర్యాంక్ కార్డులో 18 మార్కులు వచ్చాయని, మెరిట్ ప్రకారం మాకు సీటు కావాలని ఇచ్చారన్నారు. మెరిట్ మార్కులున్న కారణంతో ఆ విద్యార్థి పేరు మెరిట్ లిస్ట్‌లో పెట్టి, స్కూల్‌కి పంపిన మాట వాస్తవమేనన్నారు. కానీ మెరిట్ లిస్ట్‌లోని అందరి మార్కులు ఆన్‌లైన్‌లో వెరిఫై చేయగా, ఈ అబ్బాయికి 13 మార్కులు వచ్చాయని తేలిందన్నారు. అర్జీలో ఉన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయగా, అది మేము ఇవ్వలేదని, ఎవరు ఇచ్చారో మాకు తెలియదని తల్లిదండ్రులు తెలియజేశారు. అదే రోజు మేము వెంటనే కణేకల్ స్కూల్‌కి ఫోన్ చేసి విద్యార్థి ఎం.అభిషే క్‌కుమార్ సన్‌ఆఫ్ హెచ్.సత్యన్న అడ్మిషన్ రద్దుచేయడం జరిగిందన్నారు. కణేకల్ గురుకులానికి కూడా ఈ విషయం తెలియజేయడం జరిగిందన్నారు. ఉమ్మడి జిల్లాలో ఏ అంబేద్కర్ గు రుకుల పాఠశాలలో సదరు విద్యార్థికి సీట్ కేటాయించడం జరగలేదన్నారు. గురుకుల విద్యాలయాల అడ్మిషన్‌ల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, మెరిట్ ఆధా రంగా ఎటువంటి అవసకతవలకు తావు లేకుండా, అర్హులకు మాత్రమే అందేలాగా జరిగిందన్నారు. ఇదే విషయాన్ని కలెక్టర్ నియమించిన ఎంక్వైరీలో కూడా తేలిందన్నారు. ఏదైనా అవకతవకలకు ఆధారాలు ఉంటే ఇవ్వమని పలు మార్లు వారిని అడిగామని, ఒక్క ఆధారం కూడా డిసిఓకు గానీ,ఎంక్వైరీ ఆఫీసర్‌కుగానీ ఇవ్వలేక పోయా రన్నారు. కేవలం కొందరు వ్యక్తులు వారికి అడిగిన తక్కువ మార్కు లకు వచ్చిన విద్యార్థులకు సీట్లు ఇవ్వని కారణంగా, ఇటువంటి నిరాధార ఆరోపణ లు చేస్తున్నారన్నారు. గురుకులాలు ఉమ్మడి అనంతపురంలో అత్యున్నత ప్రమాణాలతో నడుస్తున్నాయని, ఇలాంటి తప్పుడు ఆరోపణలు విఘాతమన్నారు.

## ఎరుకుల లక్ష్మిదేవిపై దాడిచేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ఎరుకుల గుజ్జల లక్ష్మిదేవిపై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకేసు నమోదు చేయానలి నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ (ఎన్‌టిఎఫ్) రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్ రాగుల రాముడు, రాష్ట్ర కార్యదర్శి గుజ్జల లక్ష్మణ్‌కుమార్ డిమా ండ్ చేశారు. కూడేరు మండలం జయపురంగ్రామానికి చెందిన ఎరుకుల గుజ్జుల లక్ష్మిదేవి, ఆమె భర్త ఎరుకుల గుజ్జల సంబువరాయుడుపై అదే గ్రామానికి చెందిన బోయ ఎర్రిస్వామి, అతని భార్య సుకన్య, అతని కొడుకు,కూతుర్లు బావమరిది కలిసి మంగళవారం (24వ తేది) సాయంత్రం 7 గంటలకు రాళ్ల,కట్టెలతో దాడి చేశారు. ఈ నేపథ్యంలో గురువారం ఏఎస్పీని బాధజతులతోపాటు ఎన్‌టిఎఫ్ నాయకులు కలిసి ఫిర్యాదు చేశా రు. దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. అనంతరం మీడియాతో ఎన్‌టిఎఫ్ నాయకులు మాట్లాడుతూ.. గుజ్జల లోక్ష్మిదేవిని, ఆమె భర్తపై బోయ మర్రిస్వామి, వారి కుటుంబ సభ్యులు దాడి చేయడమే కాకుండా కులం పేరుతో దూషించి, ఊర్లోనే ఉండకూడదని, ఉంటే చంపుతామని, మీకు దిక్కున్నచోట చెప్పుకోండి, అధికార పార్టీ వాళ్లమంటూ భయబ్రాంతులకు గురిచేయడం తగదన్నారు. గతంలో కూడా ఇదే విషయాన్ని కూడేరు పోలీస్‌స్టేషన్ సిఐకు ఫజర్యాదు చేశ్శామని, సిఐ ఎలాంటి చర్యలు తీసుకోకపోగా, తానేమీ చేయలేనన్నట్టుగా బయటకు పంపించేశారని ఆరోపించారు. ఈ విషయంపై తాము ఏఎస్పీని కలసి వివరించామన్నారు. పోలీసు అధికారులు విచారణ చేపట్టి, దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏఎస్పీని కలిసి వారిలో అనురాధ, లక్ష్మిదేవి, సంజీవ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జిఓ నెంబర్ 42 రద్దుకు డిమాండ్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

జీవో నెంబర్ 42ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిసిటిఎ ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రభుత్వ కళాశాల అధ్యాప కుల సంఘం (జిసిటిఏ) ఎయి డెడ్ కళాశాలలను ప్రభుత్వంలో విలీనం కోసం గత ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 42ను రద్దు చేయాలని, ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకువని రిప్రజం టేషన్ ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ.. విద్యా శాఖ మంత్రిలోకేష్‌తో దీని గురించి చర్చిస్తానుఅన్నారు. ఈ సందర్భంగా నాయకులు ఇటీవల కాలం లో సర్వీస్ నిబంధనలు లేకుండానే వారికి ఇచ్చిన ప్రిన్సిపాల్ పదోన్నతులను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డా.కె.శ్రీధర్ రాష్ట్ర ఆర్థిక కార్యదర ఇశ డా.జి.రాజశేఖర్ అధ్యాపకులు డా.జి.చలపతి, డా.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## టొయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్ విజేత పేరూరి లక్ష్మి సహస్ర

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ప్రతిష్టాత్మకమైన 17వ టొయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్ (టిడిసిఏసి) గ్లోబల్ పోటీలో ఫైనలిస్టులలో ఒకరిగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువ కళాకారిణి కుమారి పేరూరి లక్ష్మి సహస్ర ఎంపికైనందుకు, టొయోటా కిర్లోస్కర్ మోటార్(టికెఎం) సంస్థ ఘనంగా సత్కరించింది. టొయోటాస్ మెమరీ కార్ పేరుతో ఆమె రూపొందించిన ఊహాత్మక స్పష్టి, 90 దేశాలు, ప్రాంతాల నుంచి వచ్చిన 712.845 ఎంట్రీల నుంచి ఎంపికైన టాప్ 26 ప్రపంచ ఫైనలిస్టులో ఒకరిగా ఆమెకు స్థానాన్ని సంపాదించింది. 12-15 ఏళ్ల విభాగంలో ఆమె సాధించిన అత్యుత్తమ విజయానికి గుర్తింపుగా, ఆమెకు యుఎస్ డి 3,000 బహుమతి లభించింది. నాలాంటి య ఉవతకు ఇంత అద్భుతమైన వేదికకు అందించినందుకు టయోటాకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు విద్యార్థిని పేరూరి లక్ష్మి పేర్కొన్నారు.

## విధుల్లో చేరిన ఎస్కేయూ లైబ్రేరియన్ భాను ప్రకాష్‌నాయక్

అనంతపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో

ఎస్కేయూనివర్సిటీ సమీపంలోని శ్రీకేంద్రీయ విద్యాలయం యస్.కె.యూ నివర్సిటీలో లైబ్రేరి యన్‌గా విధులు నిర్వర్తిస్తు భాను ప్రకాష్‌నాయక్ తిరిగి గురువారం విధుల్లో చేరారు. సంబంధిత ఉన్నతాధికారులు సస్పెన్షన్ ఎత్తివే యడంతో విధు ల్లో చేరినట్లు తెలుస్తోంది. 2023 సంవత్సరం ఆగ స్టు 14వ తేదిన కొంతమంది తల్లిదండ్రులు బి.భాను ప్రకాష్‌నాయక్‌పై దాడి చేశారు. ఆ సంఘటనపై కొంత మంది ఉన్నతాధికారులకు తప్పుడు ఫిర్యాదు చేయ డంతో 2023 సంవత్సరం అక్టోబర్ ఏడో తేదిన కేంద్రీయ విశ్వవి ద్యాలయ సంఘటనను, హైదరాబాద్ వారు భాను ప్రకాష్ నాయక్‌ను ఉద్యో గం నుంచి సస్పెండ్ చేశ్శారని నాయక్ చెబుతున్నారు. ఆ తర్వాత కేంద్రీయ విశ్వవిద్యాలయ సంఘటన్ కమిషనర్ విచారణ జరిపి కొంత మంది తల్లి దండ్రుల దుర్మార్గ ఉద్దేశాన్ని తెలుసుకొని 2024 సంవ్సరం సెప్టెంబర్ 25వ తేదిన తన సస్పెన్షన్‌ఎత్తివేసి ఉద్యోగానికి హాజరు కామని ఉత్తర్వులు జారీ చేసినట్లు భాను ప్రకాష్ నాయక్ తెలియ జేశారు. అందులో భాగంగా కేంద్రీయ విశ్వవిద్యాలయ సంఘటన కమిషనర్ ఇతరుల మేరకు గురువారం విధులకు హాజరైనట్లు బి.భాను ప్రకాష్‌నాయక్ ఒక ప్రకటనలో తెలియజేశారు.



భాను ప్రకాష్‌నాయక్

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

### - పార్టీనేతలతో అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్దామని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పార్టీనేతలకు సూచించారు. జిల్లా వైసీపీ అధ్యక్షులుగా నియమితులైన అనంత వెంకటరామిరెడ్డిని పామి డి మండల నేతలు మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ చెన్నకేశవరెడ్డితో కలిసి ఆయన నివా సంలో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లాలో అనంత వెంకట రామిరెడ్డి నాయకత్వంలో పార్టీకి పూర్వ వైభవం వస్తుందని వారు ఆకాంక్షించారు. ఈస ందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ఆచరణ కాని హామీతో ప్రజలను మోసం చేసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. 100 రోజులపాలనలో ప్రజలకు తాము మోస పోయామని అర్థం అవుతోం దన్నారు. పార్టీ నేతలు స్థానికంగా విబేదాలను పక్కన పెట్టి పార్టీ బలోపేతం దిశగా కృషిచేయాలని సూచించారు. త్వరలోనే నియో జకవర్గాల వారీగా పార్టీ సమావేశాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున పామిడి మండల ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అనంతను సన్మానిస్తున్న పామిడి మండల నేతలు

## సరిగమప సీజన్-16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ లాంచ్

అనంతపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో

వినోదం అందించేందుకు జీ తెలుగు ఆవిర్భావం నుంచి విలక్షణమైన ఫిక్షన్, నాన్ ఫిక్షన్ షోలు, సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులకు అందు లేని వినోదం అందించేందకు నిరంతరం కృషి చేస్తోంది. వినోదాల పరం పరను కొనసాగిస్తూ జీ తెలుగు పాపులర్ షో సరిగమప సరికొత్త సీజన్‌తో వచ్చేస్తోందని జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్ అనురాధ తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. యువ అసాధారణ ప్రతిభావంతులకు ఎల్లప్పుడూ లాంచ్ ప్యాడ్‌గా ఉన్న జీ తెలుగు సరిగమప సీజన్ 16ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన ఆనరు. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకాదరణతో విజ యవంతంగా 15 సీజన్లు పూర్తి చేసుకున్న జీ తెలుగు సరిగమప తన తదుపరి సీజన్‌ను ఘనంగా ప్రారం భిస్తోంది. సరిగమప సీజన్-16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ సెప్టెంబర్ 29న, సాయంత్రం 6:00 ప్రారంభం, అక్టోబర్ 6 నుంచి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు మీ జీ తెలుగులో మాతమే. ఈ సీజన్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నామంటూ ధీమా వ్యక్తం చేశారు.



సరిగమప ఇమేజ్ ఫోటో

## 29న ఏపి హిందీ ఆన్‌లైన్ మోడల్ టెట్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

హిందీ సేవా సదన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 29వ తేదీన ఆదివారం మ ధ్యాహ్నం 2 గంటల నుంచి 4:30 గంటలకు సేవాసదన్ యాప్‌లో రాష్ట్రస్థాయి టెట్ హిందీ ఆన్లైన్ మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు హిందీ సేవా సదన్ వ్యవస్థాపకులు, ప్రధానకార్యదర్శి ఎస్.గైబువల్లి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 5వ తేదిన ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న టెట్ హిందీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఈ మోడల్ ట ఎస్ట్ వలన ఆన్‌లైన్‌లో పరీక్ష విధానం, సమయపాలన మీద సంపూర్ణ అవగాహన కలుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9848783787లో సంప్రదించాలని తెలిపారు.



ఎస్.గైబువల్లి

## ఎంపి కుమారుని జన్మదిన సందర్బంగ రక్తదాన శిబిరం

బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినా రాయణ కుమారుడు డాక్టర్ అంబికా వీక్షిత్ పుట్టినరోజు వేడు కలు గురువారం బుక్కరా యసముద్రం మండల కేంద్రం లోని శ్రీ వాల్మీకి దేవాలయం వద్ద కేక్ కట్‌చేసి అత్యంత ఘనంగా నిర్వహిం చారు. అనంతరం వీక్షిత్ జన్మదిన సందర్భంగ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి,ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గర్భిణీ స్త్రీలకు బెడ్లు,పండ్లు పంపిణీచేశారు.ఈ కార్యక్రమానికి బిసి సంక్షేమ సంఘం శింగనమల నియోజకవర్గం అధ్య+క్షులు నరేష్, జనసేనా నియో జకవర్గం నాయకులు సాకే మునీంద్ర, టిడిపి యువ నాయకులు సురేష్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఎర్రిస్వామి,మండల టిడిపి నాయకులు ఎర్రిస్వామి (జిరా క్స్‌సెంటర్), ముని రాజ్,ధన, కామేష్,గౌతం, సాయి,తాహిర్,తేజ,మధు తదితిరులు పాల్గొన్నారు.



డాక్టర్ వీక్షిత్ పుట్టినరోజు వేడుకలు

## కాలనిలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్యేకు సిపిఐ వినతి

బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని కెవిఎస్‌నగర్,వీరభద్ర కాలని,గిరిప్రసాద్‌నగర్ కాలనిల్లో మౌళిక వసతులు తాగునీరు, విద్యుత్, రోడ్లు వేయించి కాలనిలకు ఇంటి పట్టాలు మంజూరుచేసి గృహ నిర్మాణం కింద పక్కా ఇల్లు నిర్మించాలని శింగనమల నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ కి సిపిఐ నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగ ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ మాట్లడుతు మీ సమస్యలను ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు, సంబందిత దేవాద యశాఖ మంత్రులతో కలసి చర్చిస్తామన్నారు.కాలనిల్లో మౌళిక వసులు త్వోరలోనే ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి నారాయ ణస్వామి, రామాంజినేయులు,బండి రామక్రిష్ణ, రాము, హరిక్రిష్ణ,వెంకటరాముడు,శ్రీరాములు,తదితిరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే శ్రావణీశ్రీ కి వినతి పత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

# ఏపీ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ పనితీరుపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సమీక్ష

## - పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన ఉన్నతాధికారులు

ఉరవకొండ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

అమరావతిలోని ఏపీ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ పనితీరుపై రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తమ విభాగంలో చేపడుతున్న కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉన్నతాధికారులు మంత్రికు వివరించారు. వివిధ అంశాల్లో రియల్ టైంలో సమాచారం తీసుకుంటూ ప్రణాళికలను రూపొందించుకుంటున్న తీరును మంత్రికు అధికారులు వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సర్వ తోముఖాభివృద్ధికి తీసుకోవాల్సి న చర్యలు, ప్రస్తుత రాష్ట్ర పరిస్థితిని దృష్టిలో పెటుకొని ప్రత్యేక ప్రణా ళిక లను రూపొందించాలని ప్రణా ళిక విభాగం అధికారులకు మంత్రి ఆదేశించారు. ఏయే రంగాల్లో దృష్టి పెడితే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందనే అంశంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులను ఆదేశించారు.



సమీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్వప్న

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ సూచన మేరకు గురువారం తపోవనం స్టాలిన్ నగర్ డివిజన్‌పరిధిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనంతపురంపార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ కలెక్టర్ వినోద్‌కుమార్ ఆర్డిఓ గ్రామ, వార్డు సచివాలయసిబ్బంది పాల్గొన్నారు. తెలుగు మహిళా రాష్ట్రప్రధాన కార్యదర్శి టి.స్వప్న ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కూట మి ప్రభుత్వం పాలనలో అన్నా క్యాంటీన్లు, వృద్దాప్య పెన్షన్లు, ఉచిత ఇసుక, ల్యాండ్ టైటిలిం గ్‌యాక్టు రద్దు మొదలగు అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను సాధ్యమైన తొందరలో అమలు చేస్తుందని వివరించారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం మూడు గ్యాస్ సిలెండర్లు పంపిణీలో భాగంగా ప్రతి కుటుంబానికి ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు మహేశ్వరి జావిద్ నాగేంద్ర తనుష్, బిజెపి జనసేన నాయకులు తెలుగు మహిళలు సుమ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.





కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యాలు

## చెత్తను వేసి పరిసరాలను అపరిశుభ్రంగా మార్చకండి

గార్లదిన్నె, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్నటువంటి అంగన్‌వాడీ వర్కర్స్‌తో స్వచ్ఛతే సేవా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిడిపిఓ ఉమా శంకరమ్మ సూపర్‌వైజర్ జ్యోతి అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించ సాగారు. ఈ కార్యక్రమంలో చెత్తను వేసి పాపం చేయకు అనే నినాదంతో పరిసరాలను ప్రతి ఒక్కరుపరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే అంగన్‌వాడీ పరిధిలో ఉన్నటువంటి మహిళలు గర్భిణీ స్త్రీలు పోషన్‌లో భాగంగా అంగన్‌వాడీ కంఏద్రాల్లో ఇచ్చేటువంటి గర్భిణీ, బాలింతలకు ఇచ్చినటువంటి రేషన్ పోషక విలువలతో కూడుకున్నటువంటి దినుసులు ధాన్యాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తీసుకొని వినియోగించుకోవాలని అలాంటప్పుడే సంపూర్ణ ఆరోగ్యంతో ప్రతి ఒక్కరు ఉండగలుగుతామని పుట్టబోయే బిడ్డలు కూడా ఆరోగ్యవంతంగా ప్రసవించడం జరుగుతుందని వారు తెలియజేశ్శారు. ఈ కార్యక్రమంలో పోషణ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ రామ్మో హన్ పంచాయితీ కార్యదర్శి శ్రీని వాస్‌రెడ్డి, జిఎంఎస్‌కే అనిత శైలజ, అంగన్‌వాడీ కార్యకర్తలు పారిశుద్ధ్య కార్మికులు ఆశా వర్కర్లు గ్రామీణ ప్రజలు పాల్గొన్నారు.



చెత్తను సేకరిస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు

## వరి పంటలో సస్యరక్షణ చర్యలు

### - మండల వ్యవసాయ అధికారి సన్నవీరస్వామి

నార్పల, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని చామ లూరు గ్రామంలో పొలం పిలు స్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి సన్నవీర స్వామి ఆధ్వర్యంలో నిర్వహజ ంచారు. ఈసందర్భంగా ఆయన రైతులతోమా ట్లాడుతూ.. వరి పంటలో ఎటువంటి సమస్యరక్షణ తీసుకోవాలనే దానిపై రైతులకు అవగాహన కల్పిం చారు. జింకు లోపం ఉండటం వల్ల వరి పంటలో ఆకులు కొనలు ఎరుపు రంగుకు మారి పెలుసుగామారుతాయని దీని వల్ల వరిపంటలో దిగుబడి తగ్గడానికి ఆస్కారం ఉంటుందన్నారు. జింకు లోపానికి ఒక లీటరు నీటికి 2.5 గ్రాముల జింకు సల్ఫేపట్‌ను ఒక లీటర్ నీటికి కలుపుకుని వరి పంటపై పిచికారి చేసుకోవాలి. పంట వేసే ముందు దుక్కిలో 20 కెజిల జింకు సల్ఫేట్‌ను వాడితే జింకు లోపం నివారణ చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాము, సుశీల, పంచాయితీ కార్యదర్శి వరలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారి కన్న వీర స్వామి

## ఆర్గానిక్ ఎరువుల ఫ్యాక్టరీ ఆకస్మిక తనిఖీ

### - గుత్తి వ్యవసాయ సంచాలకులు ఎం.వెంకటరాముడు



ల్యాబ్‌ను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు



యాజమాన్యంతో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారులు

శింగనమల, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని బండమీద పల్లి గ్రామంలో ఉన్న స్వర్ణభూమి ఫెర్టిలైజర్ ఆర్గానిక్ ఎరువుల కర్మాగారాన్ని గురువారం గుత్తి డివిజన్ వ్యవసాయ సంచాలకులు ఎం.వెంకటరాముడు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైసెన్స్, స్టాక్ రిజిస్ట్రార్, గోడౌన్‌స్టాక్, ల్యాబోరేటరీని ఆయన తనిఖీ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్, యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇటుకలపల్లి సిఐని కలిసిన కుంచెరపు గంగాధర్

శింగనమల, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ఇటుకలపల్లి సిఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వడ్డే హేమంత్‌ను గురువారం జిల్లా బిజెపి, ఓబిసి ఉపాధ్యక్షులు కుంచెపు గంగాధర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మైనార్టీ నాయకులు ఇలియాజ్, గౌతమ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ కార్యదర్శి రమ ఆకస్మిక తనిఖీ

పామిడి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా గ్రంధా లయ సంస్థ కార్యదర్శి రమ గురువారం స్థానిక గ్రంధాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రంధాలయానికి రోజూ వారిగా ఎంతమంది పాఠకులు వస్తున్నారని గ్రంధా లయ అధికారిణి వెంకటటక్ష్మిని అడిగి తెలుసుకున్న జిల్లా గంధాలయ సంస్థ కార్యదర్శి రమ అక్కడున్న పాఠ కుల సందర్శన రిజిష్టర్‌ను, గ్రంథాలయ పుస్తకాలను, రికార్డులను పరిశీలించారు. మండలంలో గ్రంథా లయ సెస్సు బకాయి ఉన్నటువంటి గ్రామపం చాయతీల నుండి సెస్సు ను వసూలు చేయాలని తెలిపారు. పాఠకుల సం ఖ్యను పెంచటానికి చర్యలు చేపట్టాలంటూ వారికి అవసరమైన పుస్తకాల కోసం నివేదికను పంపించాలని పరిశీలించి అందుకనుగుణంగా మంజూరు చేయటం జరుగుతుందని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమ వెల్లడించారు. గ్రంథాలయ అధికారిణి వెంకటటక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న గ్రంథాలయ కార్యదర్శి రమ

## 50 శాతం డిస్కౌంట్‌తో సంథింగ్ సేల్స్ ప్రారంభం

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ప్రముఖ వినియోగదారుల టెక్ బ్రాండ్, సంథింగ్, హెచ్1 2024లో 567 శాతం వృద్ధితో దేశంలోనే అత్యంత వేగంగా పెరుగుతున్న స్మార్ట్ ఫోన్ బ్రాండ్‌గా నిలిచింది. రాబోయే ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ కోసం సరికొత్త, అత్యంతగా కోరుకునే సథింగ్, సిఎంఎఫ్ ఉత్పత్తులపై గొప్ప డిస్కౌంట్లను ప్రకటించింది. 50 శాతానికి పైగా డిస్కౌంట్‌లతో అతి తక్కువ ధరలు ప్రకటించిన నేపథ్యంలో నేటి నుంచి ఫ్లిప్‌కార్టులో ఈ ఉత్పత్తులు అందుబాటులోకి రానున్నాయి.

## తహాశీల్దార్ మోహన్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు.

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 26ప్రభాతవార్త:

అనంత రూరల్ మండల నూతన తహాశీల్దార్‌గా బాధ్య తలు స్వీకరించిన తహాశీల్దార్ మోహన్ కుమార్‌ను గురువారం టిడిపి ఎస్టీ సెల్ అధికార ప్రతి నిధి సాకే వీరాంజనే యులు, ఎస్ ఎంఎస్ రాజు, అంజి నాయక్ ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలసి ఆయనకు పుష్పగుచ్చాం అందజేసి శుభా కాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ రూరల్ మండల ంలోని అన్ని గ్రామాల ప్రజలందరికి అందుబాటులో ఉంటు వివిధ సమస్య లతో కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలను ఏప్పటికి అప్పుడు పరిష్కరించి మండల అభివృద్ధికి కృషి చేయాలని వారు తహాశీల్దార్‌ను కోరారు.



తహాశీల్దార్‌కు పుష్పగుచ్చాం అందజేస్తున్న టిడిపి నాయకులు.

## నిధుల పక్కదారిపై ప్రశ్నల వర్షం

### సమాధానమివ్వక బిత్తరపోయిన సిఇవో- రైతుల రుణాల రెన్యూవల్‌పై చర్చ - పెండింగ్ జీతాలపై ఉద్యోగుల ఆగ్రహం



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టరు



జెసికి వినతిపత్రం సమర్పిస్తున్న యూనియన్ నాయకులు

అనంతపురం, సెప్టెంబరు 26, ప్రభాతవార్త ప్రతినిధి

ఆప్కాబ్ నిధుల పక్కదారిపైన, రైతుల రుణాల రెన్యూవల్‌పైన, ఉద్యోగుల పెండింగ్ జీతాల చెల్లింపులపైన పలువురు ప్రశ్నల వర్షం కురిపించారు. గురువారం అనంతపురం జిల్లా సహకార బ్యాంకు 127వ మహాజన సభ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాయింట్ కలెక్టరు శివ్ నారాయణ్ శర్మ హాజరయ్యారు. ఎడిసిసి బ్యాంకు ఇన్‌ఛార్జి సిఇవో సురేఖరాణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలు సమస్యలపై సంధించిన ప్రశ్నలకు సమాధానమివ్వలేక సిఇవో బిత్తరపో యారు. సమావేశ ప్రారంభంలోనే కొందరు ఆడిటర్లు చాలా సొసైటీలు నష్టాల బాటన ఎందుకు పడుతున్నారో వివరించారు. జిల్లా కేంద్ర కార్యాలయంలో ఉన్న కొందరు అధికారుల ఒంటెత్తు పోకడ వల్ల సొసైటీలు నష్టాల బాటన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల రుణాల రెన్యూవల్ సమయంలో 7 శాతం వడ్డీలో 3 శాతం మినహాయించిన డబ్బంతా ఎడిసిసి జిల్లా కేంద్ర ఖాతాలోనే ఉంచుకుంటూ స్వాహా చేస్తున్నారని కొందరు ఆరోపించారు. ఇలా వచ్చిన 2.80 కోట్ల రూపాయల నిధులు ఏం చేశారని ప్రశ్నించారు. దీనిపై సిఇవోతో పాటు అధికారులు కూడా ఏం సమాధనమివ్వాలో తెలియక బిత్తరపోయారు. బ్యాంకు కంప్యూటరీకరణ, గోడౌన్ల నిర్వహణ, ఉద్యోగుల వేతనాలపై సుదీర్ఘ చర్చ జరిగింది.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని జెసికి వినతి

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రైమరీ అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ సొసైటీస్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు వెంకటేశ్, ఆంజినేయులు, ప్రతాప్‌రెడ్డి, హరికృష్ణలు జాయింట్ కలెక్టరుకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులకు కొన్ని నెలలుగా వేతనాలు అందలే దని, తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. హెచ్‌ఆర్ పాలసీని అమలు చే యాలన్నారు. డిసిటి పోర్టల్‌లో సబ్యులు డేటా పూర్తి అప్‌లోడ్ చేయడానికి, కంప్యూటరీకరణ పూర్తి చేయడానికి కనీసం సమయం కేటాయించాలని కోరారు.

## ఐజి నగర్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లు తొలగింపు పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా.

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీ లోని ఐజి నగర్‌కు పోవు రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లును తొలగి ంచడం జరిగిందని పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్కలపల్లి కాలనీ పంచాయితీలోని ఐజి నగర్‌కు పోవు రోడ్డుకు ఇరువై పులా కంపచెట్లు పెరిగి కాలనీకి పోవు ప్రజలు,వాహనదారులు ఇబ్బందులు పడుతున్న విషయం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి పోవడంతో ఎమ్మెల్యే రడ్డుకు ఇరువైపులా పెరిగిన కంపచెట్లు తొలగించి ప్రజలకు, వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించడంత ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గురువారం పంచాయితీ కార్మికు లతో రోడ్డుకు ఇరువైపులా పెరిగిన కంపచెట్లును జసిబితో తొలగించి కాలనీలోని డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయించి కాలువలపై బ్లిసింగ్ పౌడర్ వేయించడం జరిగిందన్నారు.



కంపచెట్లు తొలగిస్తున్న దృశ్యం.

